## ꞉꞉ " సుందరకాండ పఠనం " – శ్రీ నిట్టల ప్రకాశదాసు రచన – 26.02.2021 ꞉꞉

**01.** పల్లవి :

రాముల వారి మాట - నవ ।
రత్నములుంచిన మూట - శ్రీ ॥ ॥ రాముల ॥

**02.** చరణం :

రాముల వారి మాట మాకు ।
దోసెడు వరహాల మూట । (శ్రీ)
పామరత్వమును బాపెడి మాట ।
కామితార్థములు గలవచ్చోట ॥ ॥ రాముల ॥

**03.** చరణం :

భక్తవరులకు పంట - బహు ।
పాతకులకు మెడ గంట ।
ముక్తి మార్గమున మొలచినదంట ।
భక్తులందరిని పిలిచినదంట ॥ ॥ రాముల ॥

**04.** చరణం :

భవ రోగములకు మందు - శ్రీపతి ।
భక్తులకును విందు ।
ఔరా ! దీని మహత్యము ఎంతో ।
కవి వరులైనా కనలేరెందు ॥ ॥ రాముల ॥

**05.** చరణం :

జడుని పుణ్యముల కోట శ్రీ ।
భద్రాచల పేట ।
అడుగు అడుగుకు శ్రీ హరి హరి యనుచు ।
వినిపించునట ప్రతి వీట ॥ ॥ రాముల ॥

\- \- \-